# శివ సంకల్పం

భమిడిపాటి సోమయాజి




ఆ రోజు ఆదివారం. ఢిల్లీ నుంచి ఉదయాన్నే తన భార్య శివాని తమ్ముడు పరమానందం భాగ్యనగరానికి విచ్చేశాడు. "వస్తూనే ఏం బావా! కులాసానా" అంటూ పలకరించి వాలుకుర్చీలో వాలాడు. "ఆ ఇప్పటివరకూ లాస్ ఏం లేదు, కులాసాగానే ఉన్నాం!" అంటూ "ఏమేవ్! మీ తమ్ముడు వచ్చేశాడు" అని గట్టిగా అరిచాడు శివుడు, వంటింట్లో ఉన్న తన భార్యకి వినపడాలని.

"ఏరా తమ్ముడూ! ఎలా ఉన్నావు" అని పలకరించింది శివాని.

పరమానందం, శివానీలాగే చాలా దైవచింతన కలవాడు. నిత్యం పూజలు చేస్తాడు.

'బాగానే ఉన్నాను' అని స్నానానికి వెళతాడు పరమానందం.

తమ్ముడు స్నానం చేసి వచ్చేసరికి కాఫీ, టిఫిన్లు రెడీ చేసింది, శివాని.

"ఏమిటే! అప్పుడే ఎప్పుడు తయారు చేశావు ఇవన్నీ" అంటూ ప్లేటు అందుకున్నాడు.

"అయ్యో! నీకైతే ఒక్క నిముషంలో తయారుచేస్తుందయ్యా మీ అక్కయ్య" అంటూ చిరునవ్వుతో చూశాడు శివానీని, శివుడు.

"పేపరు వచ్చింది కదా చూస్తూండరా తమ్ముడూ, నేను వెళ్ళి వంట ప్రయత్నంలో ఉంటాను" అంది శివాని.

పరమానందానికి పేపరు క్షుణ్ణంగా చూసే అలవాటు. పేపరు, తేదీ నుంచి ప్రింటెడ్ అండ్ పబ్లిష్డ్ దాకా చదువుతాడు.

పేపరు తీసుకుని చదవడం మొదలు పెట్టాడు. ఒక గంటలో మొత్తం పేపరు చదివేశాడు. ఇంక సప్లిమెంటరీ పుస్తకం మాత్రం మిగిలింది. దానిలో కూడా ఆఖరి పేజీకి వచ్చేశాడు. అక్కడ పుస్తక సమీక్షలో "శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర భాష్యము అనే పుస్తకం గురించి రాసిన సమీక్ష చదివాడు. పేజీలు 888 అనీ వెల రూ.50 అంటూ మొత్తం వివరాలన్నీ చదివేశాడు, అలవాటు ప్రకారం, ఎడ్రస్ పూర్తి వివరాలు లేవు బరకత్‌పురా అని ఇచ్చారు.

మొత్తం చదివేసి "అక్కయ్యా" అంటూ ఒక గావుకేక పెట్టాడు.

టిఫిన్ ఎక్కువై, ఏ ఆయాసమేమైనా వచ్చిందేమో అని అక్కయ్య ఆత్రంతో వంటింట్లోంచి, పరుగుపరుగున వచ్చింది. "ఏమిట్రా అంత కేకవేశావు? హడలి చచ్చాను" అంది.

"ఏమిటేమిటే బాబూ! 888 పేజీలు పుస్తకం రూ. 50" అన్నాడు. నా జీవితంలో, మనదేశంలో ఇంత చవకగా పుస్తకం అమ్మడం మొదటిసారి చూస్తున్నాను" అన్నాడు.

"వీడి జీవితంట! ఏదో పెద్ద వయస్సున్నట్టు వీడికి ముప్పై ఏళ్ళే కదా!" అనుకున్నాడు శివుడు.

"ఏం పుస్తకంరా! బాబూ అంత చవక " అన్నది శివాని.

'ఏదో పుస్తకం అయితే అంత గట్టిగా ఎందుకు అరుస్తానే. "శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర భాష్యము" అంటూ ఆ "సమీక్ష" శివానికి చూపించాడు. "ఈ.టి.వి." లో ఆ భాష్యం విన్నప్పటినుంచీ ఆ భాష్యం మీద నాకు చాలా ఇష్టం కలిగింది. వస్తూనే ఈ ప్రస్తావనే చేశాను బావగారితో కూడా" అన్నాడు, అక్కయ్యతో పరమానందం.

నిజానికి శివుడు, శివానీ కూడా అటువంటి పుస్తకం చదవాలనుకుంటున్నారు. శివుడు కూడా ఆ పుస్తక సమీక్ష చదివాడు. "బాగుంది! ప్రచురణ కర్తలు నిజంగా గొప్ప సేవ చేస్తున్నారు" అన్నాడు శివుడు.


"బరకత్‌పురా ఏరియా పెద్దదా, పూర్తి వివరాలు లేవుకదా! ఆ అమ్మేచోటు దొరుకుతుందంటావా అక్కయ్యా!" అన్నాడు.

"మీ బావగారు ఒకప్పుడు బరకత్‌పురా బ్రాంచి ఆఫీసులో పనిచేశారు. ఆయనకి అవన్నీ కొట్టినపిండే. ఆయన రేపు వెళ్ళి తెస్తారులే" అంది శివాని.

"నాకు మాత్రం ఒక పదిహేను పుస్తకాలు

## మెజిషియన్ మనోహరరావుకు ఢిల్లీ తెలుగు అకాడమీచే "ఉగాది పురస్కారం-2004"

ఆంధ్రప్రదేశ్ మెజిషియన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లో క్రైమ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న శ్రీ యస్.మనోహరరావును ఢిల్లీ తెలుగు అకాడమీ వారి "ఉగాది పురస్కారం-2004" సందర్భంలో "రాష్ట్ర వికాస



మనోహరరావుకు 'రాష్ట్ర వికాస శిరోమణి' ప్రదానం

శిరోమణి" అవార్డుతో ఘనంగా సత్కరించారు. ది. 14-03-2004 తేదీన ఫిక్కీ ఆడిటోరియం, న్యూఢిల్లీలో జరిగిన ఢిల్లీ తెలుగు అకాడమీవారి "ఉగాది పురస్కారం-2004" కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ శ్రీ పి.యస్.రామ్మోహనరావుగారి చేతుల మీదుగా మెజిషియన్ శ్రీ యస్.మనోహరరావును సన్మానించి ఈ అవార్డును ఇవ్వడం జరిగింది.

ఈ సన్మాన సభకు ముఖ్య అతిథిగా ఢిల్లీ గవర్నర్ శ్రీ విజయ్ కపూర్, సిక్కిం గవర్నర్ శ్రీ వి.రామారావు, ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ డి.జి. అండ్ డి.జి.పి. శ్రీ హెచ్.జె.దొర, ఢిల్లీ జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డా॥ యు.యన్.బి.రావు, శ్రీ దైవజ్ఞశర్మ, సినీనటులు శ్రీ కోట శంకరరావు, సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్, ఢిల్లీ తెలుగు అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ శ్రీ. కె.పద్మనాభయ్య, జనరల్ సెక్రటరీ యన్.వి.యల్. నాగరాజు మొదలైన ప్రముఖులు హాజరయి, మేజిక్‌రంగంలో మనోహరరావు చేసిన కృషిని కొనియాడారు.

కావాలి. ఢిల్లీలోఉన్న మన తెలుగు మిత్రులు కొంతమందికి ఇస్తాను. వాళ్ళంతా సంతోష పడతారు. ఏభయ్యేకదా! పుస్తకాలు తక్కువ ధరకి కొని ఎక్కువ పుణ్యం టోకున సంపాదిద్దాం" అనుకున్నాడు పరమార్థం కోసం, పరమానందం.

"విన్నారుగా! మా తమ్ముడికి పదిహేను, మనకి పది తీసుకు రండి. మనం కూడా అందరికీ ఇద్దాం" అన్నది శివాని.

"మీ తమ్ముడూ నువ్వూ అన్తమానూ ఈ పుస్తకాల గొడవేనా, నాకు టిఫిన్ పెట్టేదేమైనా ఉన్నదా" అని విసుక్కున్నాడు శివుడు.

శివుని కాపురం మియాపూర్‌లోని ఎపార్ట్ మెంట్స్‌లో, అదే అతని కైలాసం. బరకత్‌పురా అక్కడ నుంచి ఒక పాతిక కిలో మీటర్లు ఉంటుంది సుమారుగా.

ఉదయం తొమ్మిది గంటలవుతోంది. ఫోన్ మోగింది. ఫోన్ అందుకున్నాడు శివుడు. పెద్ద బావమరిది వైజాగ్ నుంచి ఫోన్ చేశాడు, వాళ్ళకి కూడా ఇరవై పుస్తకాలు కావాలని.

తర్వాత ఇంకో ఎస్.టి.డి. ముంబాయి నుంచి శివానీ మేనమామగారు పాతిక పుస్తకాలకి ఇండెంట్ వేశారు.

"ఇన్ని పుస్తకాలు ఇస్తారో ఇవ్వరో! మనిషికి రెండు పుస్తకాలు మాత్రమే ఇవ్వబడును అని బోర్డు పెడితేనో" అని పలుపలు విధాలా ఆలోచిస్తున్నాడు శివుడు.

ఇంతలో కాలింగ్ బెల్ మోగింది. కింది ఎపార్ట్‌మెంట్‌లో ఉంటూన్న లలితగారు! ఆవిడ చాలా భక్తురాలు. ఆవిడ విష్ణు, లలితా సహస్రనామములు నిత్యపారాయణ చేస్తుంది. ఆవిడ ఇంట్లోకి వస్తూనే " ఏమండీ శివానీగారూ! ఈ రోజు పేపర్లో లలితా సహస్రనామ భాష్యం ఖరీదు 50 అని వేశారు. మీరు చూసే ఉంటారు లెండి. చాలా చవక కదూ!" అంది.

"అవునండీ! మావారు వెళుతున్నారు. మీకు కూడా కావలిస్తే తెప్పిస్తాను" అంది.

"ఎందుకండీ అన్నయ్యగారికి శ్రమ!" అన్నది ఆవిడ.

"శ్రమ ఏమున్నది? మా వారికి ఆ ఏరియా అంతా కొట్టిన పిండి. అంతకు ముందు మీ అన్నయ్యగారు బరకత్‌పురా ఆఫీసులో పనిచేశారు. మీకెన్ని కావాలో చెప్పండి చాలు" అన్నది శివాని. ఆవిడ కూడా ఒక అయిదు కావాలంది.


"ఇప్పటికి చాలా పుస్తకాలకి ఇండెంట్స్ వచ్చాయి" అంది శివానీ తానేదో పెద్ద స్టేషనరీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నట్టు!

ఇదంతా చూస్తున్న శివుడు ప్రళయ రుద్రుడవు తున్నాడు. "ఏం చేస్తాం. ఇండెంట్లు పెరిగిపోతున్నాయి. అంతా ఈశ్వరేచ్ఛ అను కున్నాడు."

ఆఖరికి, ఆ కాలనీ మహిళామండలి ప్రెసిడెంట్‌గారు వచ్చి, ఒక అయిదువేలు ఇచ్చి వంద పుస్తకాలు తెమ్మన్నారు. ఈసారి ఎందుకో శివాని అంది "కాలనీలో ఉన్న విష్ణుమూర్తిగారి ఆఫీసు బరకత్‌పురా దగ్గర్లోనే ఉన్నదికదా! ఆయన చేత తెప్పించమని" "ఎందుకండీ! అన్నయ్యగారు ఎలాగూ వెళుతున్నారుకదా! ఈయన చేత తెప్పిద్దాం" అంది ప్రెసిడెంట్‌గారు. నా ప్రెసిడెంట్‌గారు విష్ణు మూర్తిని నమ్మరు. ఎందుకంటే ఎగ్జిబిషన్‌లో దుప్పట్లు అవీ కొనమని, వెయ్యి రూపాయలిస్తే అవి దిగమింగాడు విష్ణుమూర్తి. శివుడైతే మింగుదామన్నా గరళం అడ్డు వస్తుంది, అనుకున్నదేమో!

"ఇంతింతై, వటుడింతై" అన్నట్లు ఇండెంట్స్ పెరిగి, పెరిగి మొత్తం పన్నెండు వేల రూపాయలు జమ అయినవి.

సరే. పుస్తకాలు తెద్దామని డబ్బు జాగ్రత్తగా పేంటు జేబులో పెట్టుకుని బయల్దేరడానికి సిద్ధమవుతున్నాడు, శివుడు.





''పోనీ బావా

## తగని సినిమాలు

'హిందీ సినిమాలు నాకు పడవు.' ఈ మాటన్నది హిందీ అంటే తెలియని ఏ ఫారినరో కాదు, హిందీ భాషని దూరంగా ఉంచాలనుకునే దక్షిణ భారతీయురాలు అంతకన్నా కాదు. మూడు తరాలుగా హిందీ చలనచిత్రసీమని ఏలుతున్న కుటుంబానికి చెందిన వనితే ఈ మాట చెప్పేసింది. రిషీకపూర్, నీతూల ముద్దుల పట్టి రిద్దిమా కపూరే ఈ మాట చెప్పేయడంతో ఆశ్చర్యపోవడం వినేవాళ్ళ వంతయింది.

నేను కూడా వస్తాను" అన్నాడు పరమానందం.

"పోనీ తీసుకెళ్ళండి" అంది శివాని ఏదో చిన్నపిల్లాడ్ని స్కూలుకి తీసుకువెళ్ళమన్నట్టు.

పరమానందంతో శివుడు వెడలె బరకత్ పురా!

బరకత్‌పురా వెళుతూనే, "ఉండవయ్యా!

ఇక్కడ ఎవర్నయినా అడుగుదాం!" అన్నాడు శివుడు. సరే ఎవర్నో అడిగారు. వాళ్ళు చెప్పలేకపోయారు. ఎవరో ఒకాయన మాత్రం చెప్పాడు. "నీళ్ళు సరఫరాచేసే చోటు ఉన్నది. అక్కడ అడగండి, వాళ్ళకు

## జాతకం మారునో లేదో!

'లగాన్' తరువాత మరో గుర్తింపు సినిమాలేని గ్రేసీ సింగ్ చేతిలో సినిమాలు మాత్రం ప్రస్తుతం బాగానే వున్నాయి. అయితే అవి తన జాతకం మార్చే సినిమాలా కాదా అన్నది గ్రేసీ దిగులు. అయితే త్వరలోనే ఆమె ర్యాంకింగ్‌లో వుంటుందని ఆమె స్నేహితులు ఆమె భుజం తడుతున్నారు. చూద్దాం!

తెలియవచ్చుని" "సరే!" అని వెతుక్కుంటూ అక్కడికి వెళ్ళారు.

అక్కడ అడిగితే ఒకతను "ఏమైనా డోర్ నెంబరు ఉందా" అని అడిగాడు.

"తెలియదు బాబూ!" అన్నాడు శివుడు. "తెలియకపోతే కష్టమే" అని ఒకవిధంగా చూశాడు శివుడికేసి. ముక్కంటి పేరు పెట్టు కున్న శివుడు ఆ 'ద్వికంటి' చూపులు తట్టు కోలేకపోయాడు. "అడిగేవాడికి చెప్పేవాడు లోకువ" అన్నది పాత సామెత! ప్రస్తుత కాలంలో, చెప్పేవాడికి అడిగేవాడు లోకువ. ఏం చేస్తాం! సామెతలు కూడా తల్లకిందులవు తున్నాయి.

ఇంక తప్పక, ఒక ఇంటిదగ్గర కాలింగ్ బెల్ కొట్టారు. లోపల్నుంచి ఒక ప్రౌఢ వచ్చింది. ఎడ్రస్ మళ్ళీ అడిగాడు శివుడు. "లలితా సహస్రనామాల పుస్తకం గురించా" అని అడిగింది ఆవిడ.

పరమానందం, అమితానందంతో "మీకెట్లా తెలిసింది మేడమ్!" అని అడిగాడు.

"ఏం లేదు! మా చుట్టాలు ప్రొద్దుట్నించీ బరకత్‌పురాలోనే కదా, మీ ఇల్లు పుస్తకాలు కావాలని ఫోన్ చేశారు. మేం పదేళ్ళ నుంచి ఇక్కడే ఉంటున్నాం. అయినా కానీ, మాకు తెలీదు. మీరు దయచేసి మా ఫోన్ నెంబరు తీసుకుని, ఆ విషయం మాకు కూడా తెలపండి. ఏమీ అనుకోవద్దు" అని చెప్పింది ఆవిడ.

"ఏమిటి బావా నీవు బరకత్‌పురాలో పనిచేశావని, అక్కయ్య అస్తమానూ చెపుతుంది. నీవేమిటి, ఆ పుస్తకాలు చోటు గుర్తించలేక పోతున్నావు" అని తగులుకున్నాడు పరమా నందం.

"ఆ అప్పటికీ ఇప్పటికీ చాలా మారిపోయి నది ఈ పురం. అయినా నేను ఆఫీసులో పని చేశాను కానీ ఈ వీధులన్నీ తిరుగుతూండే వాడ్నా?" అంటూ, కొంచెం నెమ్మదిగా అన్నాడు శివుడు. మళ్ళీ గట్టిగా అంటే వాళ్ళ అక్కయ్యతో చెపితే, అదో గొడవ!

మొత్తం మీద ఆ పుస్తకములు అమ్మే చోటు దొరికింది.

శివుడు పన్నెండు వేలు పైకి తీసి, "రెండు వందల నలభై లలితా సహస్రనామ భాష్యం పుస్తకాలు కావాలన్నాడు" అక్కడ ఒకాయన వాళ్ళ కేష్ లెక్క చూసుకుంటూ చెప్పాడు, "ఒక్కొక్క పుస్తకం ఏభై డాలర్లనీ, రూపాయల్లో అయిదు వందలని, "ఏభై" అని, ఆ పత్రికలో వేశారని, డాలర్లని తెలియపరచలేదని"

## (గళ్ల) నుడి కట్టండి!

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ■ | 1 | 2 | | ■ | 3 | |
| 4 | ■ | | ■ | 5 | | ■ |
| 6 | | | ■ | ■ | ■ | 7 |
| | ■ | ■ | 8 | ■ | 9 | |
| ■ | 10 | 11 | | ■ | ■ | |
| 12 | ■ | | ■ | 13 | 14 | |
| 15 | | | | ■ | | ■ |

**పజిల్ చేరవలసిన తేదీ**
**17-04-2004**

**అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పున అందచేస్తాము**

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు ..............................

చిరునామా..............................

..............................

పిన్‌కోడ్ : ☐☐☐☐☐☐

## ఆధారాలు:

కూర్పు : గుమ్మా ప్రసాదరావు

### అడ్డం

1. పాములెక్కడ వుంటే అక్కడ ఊరు కన్పిస్తుంది
3. వానరాన్ని చూసుకో తినేది పట్టుకు పోగలదు
5. నారింజ పండులో వుండేది
6. పిట్ట
9. అశ్వత్థము
10. నలువదియవ సంవత్సరం
13. ఒక గ్రహము
15. వాలి సినిమా కాదు, పార్వతి

### నిలువు

2. గురి
3. అడవి
4. కృష్ణుడిని ఆరాధించిన గొల్లది
7. చెవిటివాడు
8. హృదయము
11. వాహనమే తిరగబడింది
12. పసిపాపల నవ్వు
14. ఆధునికం మధ్య నున్న ఏరు

**24-03-2004 (గళ్ళ) 'నుడి కట్టండి'కి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు**

1. ఎన్. శ్రీదేవి, అమలాపురం
2. కె. హర్షవర్ధన్ - తిరువూరు
3. టి.ఎస్. కుమార్, రాజమండ్రి
4. వి. ప్రసన్న, హైదరాబాద్
5. ఎన్. కిషోర్, కడప

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ■ | మై | క | ము | ■ | బే | సి |
| మా | ■ | ల | ■ | దూ | డ | ■ |
| స | ర | సం | ■ | ■ | ■ | క |
| ము | ■ | ■ | పా | | లీ | ల |
| ■ | అం | గ | డి | ■ | ■ | రూ |
| మ | ■ | ల | ■ | ప | సు | పు |
| గ | మ | ని | క | ■ | ధ | ■ |

చెప్పాడు. కానీ ధర తగ్గించి ఒక్కొక్క పుస్తకం నాలుగు వందలకి ఇస్తామన్నాడు.

"హా! ఈశ్వరా!" అని శివుడు కుర్చీలో వెనక్కి జేరగిలపడి, రెండు గ్లాసులు మంచినీళ్లు తాగి "హా శివానీ!" అని కూడా అన్నాడు.

"ఎంతమంది దేవుళ్ళని తలచినా లాభం లేదు సార్! ధరమాత్రం తగ్గించలేం!" అన్నాడు, కౌంటర్లో వాళ్ళు.

మళ్ళీ, బరకత్‌పురా నుంచి మియాపూర్ బయల్దేరారు వాళ్ళు. వాళ్ళెక్కిన బస్ చాలా రద్దీగా ఉంది. శివుడికి ఒక సీటు దొరికింది. పక్కన కూర్చున్నవాడు, కుకట్‌పల్లి వరకూ టికెట్ కొని నాంపల్లిలో, అంటే ఇంచుమించు ఒక పది కిలో మీటర్ల ముందే దిగిపోయాడు. "హమ్మయ్య! ఒక శని వదిలింది" అంటూ పరమానందం శివుడి పక్కసీట్లో కూలబడ్డాడు.

నీర్సంగా ఇల్లు చేరిన శివుడు, ఆ పుస్తకం ఖరీదు విషయం వివరంగా చెప్పాడు. "పుస్తకం ఖరీదు విషయం సరే! మీరు బరకత్‌పురాలో పనిచేశారు కదా! మీకింత టైమ్ పట్టడమేమిటి? అంతా పరమానందయ్య శిష్యుల్లా ఉన్నారు" అంది శివాని. వెంటనే శివుడికేసి చూశాడు పరమానందం, శివుడు వాడి శిష్యుడే అయినట్లు!

"సరే! ఆ డబ్బు ఇవ్వండి. బీరువాలో పెట్టి, రేపు ఎవరి డబ్బు వాళ్ళకిచ్చేస్తాను" అంది శివాని.

ప్యాంట్ సీక్రెట్ పాకెట్‌లో చెయ్యి పెడుతూంటే డబ్బు లేదు సరికదా, చెయ్యి పేంటు జేబులో నుంచి బయటకి వచ్చింది.

అరే! డబ్బు పోయింది. పన్నెండు వేల రూపాయలు. అన్నీ అయిదు వందల నోట్లే. జాగ్రత్తగా తీసుకెళ్ళవచ్చని అన్నీ అయిదు వందల నోట్లు కింద మార్చాడు.

"ఈ బరకత్‌పురా ఆఫీసులో పని చెయ్యడం నా ప్రాణానికి వచ్చింది" అనుకున్నాడు శివుడు. "పుస్తకాలూలేవు ఏమీ లేవు కానీ అంతడబ్బు పోగొట్టుకుని ఇంటికి వచ్చారు. పోనీ ఏ ఆటోలోనైనా రావల్సింది".

"ఆటోలో వెళదామంటే ఇదిగో మీవాడే బస్సులో వెళదామన్నాడు" అన్నాడు శివుడు.

"వాడికేం తెలుసండీ! వాడు కుర్రకుంక" అంది శివానీ.

వారు "కుర్రకుంక" నేను "బరకత్‌పురా" అనుకున్నాడు, మతిలేని శివుడు.

జనరల్ ప్రావిడెంట్ ఫండ్ నుంచి అప్పు తీసుకుని ఎవరి డబ్బు వాళ్ళకిచ్చేశారు.

"అవునయ్యా శివా! నిన్న మొన్న సోమవారం అడుగుదామనుకున్నాను! ఆ రోజు నీవు శెలవు పెట్టావు. నీవు బరకత్‌పురాలో చాలా రోజులు పని చేశావు కదూ! అక్కడ దొరికే లలితా సహస్రనామ భాష్యం పది పుస్తకాలు తేగలవా" అని అడిగారు ఆఫీసర్. శివుడు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. "ఎందుకు అప్‌సెట్ అవుతున్నావు. శెలవు కావాలంటే ఇస్తాను. ఇంట్లో ఏమైనా సమస్యలుంటే చెప్పు" అన్నాడు.

నిశ్శబ్దంగా, నీరసంగా బయటికి వచ్చేశాడు పాపం బికారి శివుడు! ☆